November 2018 నవంబర్ 2018

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

SBISUHC RIGHT IS MIGHT RIGHT DUTY

*Rights without duties make anarchy*
*Duties without rights make slavery*

\- Francis Bacon

*Eternal Vigilance is the price of liberty* - **Jawaharlal Nehru**

## "యూనియన్‌ను ముందుకు నడపడంలో లోకల్ సెక్రటరీల పాత్ర కీలకం"

\- కా॥వి.వి.ఎస్.ఆర్. శర్మ




**గు**ంటూరు మాడ్యూల్ నర్సరావుపేట రీజియన్ రీజినల్ కమిటీ మీటింగు నర్సరావుపేటలోని శ్రీ పట్టాభిరామస్వామి దేవస్థానంలోని శ్రీ వెంకటేశ్వర ఎ.సి.కళ్యాణమండపంలో గుంటూరు మాడ్యూల్ వైస్ ప్రెసిడెంట్ కా॥జి.విజయమోహన్ అధ్యక్షతన 27-10-2018న జరిగింది. ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షులు, మన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైద్రాబాద్ సర్కిల్ జనరల్ సెక్రటరీ కా॥వి.వి.యస్.ఆర్.శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కామ్రేడ్లు ఉత్సాహభరితముగా ఇచ్చిన స్లోగన్స్ నాయకులను మరియు పట్టణ ప్రజలను కూడా విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సభలో హెడ్ క్వార్టర్స్ డి.జి.యస్‌లు కా॥యల్.చంద్రశేఖర్, కా॥ఆర్. నరేంద్ర కుమార్, గుంటూరు మాడ్యూలు డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥పి.ప్రసాద్ మరియు గుంటూరు మాడ్యూలు ఆఫీస్ బేరర్స్ ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భముగా మన ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.యస్.ఆర్.శర్మ మాట్లాడుతూ ఈ యూనియన్‌పై సభ్యులకు ఉన్న అచంచలమైన ప్రేమ, విశ్వాసం తలుచుకుంటుంటే ఒక్కోసారి మాటలు కరువవుతాయి. ఇంతటి మహత్తరమయిన సంస్థకు ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం నా అదృష్టం. జనరల్ సెక్రటరీగా నా బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నానంటే అందుకు అచంచల విశ్వాసంతో నన్ను నడిపిస్తున్న అసంఖ్యాక మెంబర్లే కారణం. మనలో ఐక్యత ఉన్నంతకాలం ఈ యూనియన్‌ను ఏ శక్తి అడ్డుకోలేదు" అని సభ్యుల హర్షధ్వానాల మధ్య పేర్కొన్నారు.

"ఈ యూనియన్‌ను ముందుకు నడపడంలో లోకల్ సెక్రటరీల పాత్ర చాలా కీలకం. లోకల్ సెక్రటరీగా ఉన్నవారు సభ్యుల సమస్యలను సావధానంగా విని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. వారి కష్టసుఖాలను అర్థం చేసుకుని వారి సమస్యలను బ్రాంచి మేనేజర్స్‌తో చర్చించి తగు పరిష్కారం కోసం ప్రయత్నించండి.





**ఎగతాళి చెయ్యడం, వ్యంగ్యంగా మాట్లాడటం వాదనలో సత్తా లేదనడానికి రుజువులు.**

ఇందులో మీకేమయినా ఇబ్బందులుంటే మీ రీజనల్ సెక్రటరీ మరియుఇన్‌ఛార్జీల సహకారం తీసుకోవాలి. ఆ సమస్య పరిష్కారం కాకపోతే సమస్యను వదిలివేయకుండా మీ మాడ్యూలు నాయకత్వం ద్వారా మా దృష్టికి తీసుకురండి. మనకు యూనియన్‌పరంగా ఉన్న స్ట్రక్చర్ ఏదయితే ఉందో అది ప్రతిస్థాయిలో సభ్యుల సమస్యల పరిష్కారం కోసం నిర్దేశించబడినది. సభ్యుల సేవే లక్ష్యంగా ముందుకు సాగి ఈ యూనియన్‌ను మరింత బలోపేతం చేద్దాం" అని పిలుపునిచ్చారు. సముచితమైన వేతన సవరణ ఒప్పందాన్ని మనం పోరాటం చేసైనా సాధించుకుందామని అన్నారు. మెంబర్లకు యూనియన్ మీద ఉన్న ప్రేమకు నా హృదయం చలిస్తుందంటూ ఒక దశలో కా॥శర్మ భావోద్వేగానికి లోనయ్యారు.

"మన ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.యస్.ఆర్.శర్మ ఈ ప్రాంతంలో జన్మించి ఈ రోజు ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్ష స్థాయికి ఎదిగిన తీరు, మనందరికి స్ఫూర్తిదాయకం కావాలి. ముఖ్యంగా యువతరం మన యూనియన్‌ను మరింత ప్రగతిపథంలో నడిపించడానికి అది ఉపయోగపడాలి" అని హెడ్ క్వార్టర్స్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥యల్.చంద్రశేఖర్ పేర్కొన్నారు.

"నరసరావుపేట కామ్రేడ్స్ చూపిస్తున్న ఉత్సాహం క్రమశిక్షణ, పట్టుదల నన్నెంతో ఆకట్టుకున్నాయి. ఇంత క్రమశిక్షణతో ఈ మాడ్యూలును నడుపుతున్న నాయకత్వానికి అభినందనలు" అని హెడ్ క్వార్టర్స్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥ఆర్.నరేంద్రకుమార్ పేర్కొన్నారు.

గుంటూరు మాడ్యూల్ డి.జి.యస్.కా॥పి.ప్రసాద్‌గారు మాట్లాడుతూ శర్మగారి నాయకత్వంలో, వారి నేతృత్వంలో రాబోయే మన యూనియన్ జనరల్ బాడీ మీటింగ్ గుంటూరులో ఘనంగా జరుగబోతుందన్నారు. అలాగే మెంబర్లు యూనియన్ నాయకత్వంపై నమ్మకాన్ని మరియు విశ్వాసం పెంచుకొని సమైక్యంగా ఉంటే మన యూనియన్ సాధించలేనిది ఏదీ లేదని, అలాగే యంగ్ జనరేషన్ బ్యాంక్ ఇన్‌స్ట్రక్షన్స్ మాత్రమే ఫాలో అవ్వాలని, బ్యాంక్ మేనేజర్స్ అనైతికమైన ఇన్‌స్ట్రక్షన్స్ ఫాలో అవ్వాల్సిన అవసరం లేదని మెంబర్లకు దశా, దిశా నిర్దేశించారు. గుంటూరు మాడ్యూల్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కా॥ఎన్.శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ, కా॥శర్మగారి అడుగుజాడల్లో క్రమశిక్షణతో పనిచేసి యూనియన్ కేతనం దిగంతాలకు ఎగురవేస్తామన్నారు. ఎ.జి.యస్.కా॥వెంకటేశ్వరరావు రాబోయే జనరల్ బాడీ మీటింగ్‌ను విజయవంతం చేయటం మనందరి బాధ్యతని, యూనియన్ పట్ల నిబద్ధతగా, నిజాయితీగా వ్యవహరించాలని మెంబర్లని కోరారు.

పల్నాడుకు నర్సరావుపేట ముఖ ద్వారమని, అలాంటి నర్సరావుపేటలో యూనియన్ రీజినల్ కమిటీ మీటింగు, హుందాగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవటం, ఇటువంటి చారిత్రత్మాక మీటింగ్‌కు కా॥వి.వి.యస్.శర్మగారు ముఖ్య అతిథిగా హాజరవటం నర్సరావుపేట రీజియన్ సభ్యులందరి అదృష్టంగా భావిస్తున్నానని, సభ్యులందరికి విప్లవాభివందనాలు తెలిపారు.

ఈ సమావేశానికి తెనాలి రీజనల్ సెక్రటరీ కా॥కె.వెంకటేశ్వరరావు, గుంటూరు రూరల్ రీజనల్ సెక్రటరీ కా॥కె.కోటిరెడ్డి, గుంటూరు అర్బన్ రీజనల్ సెక్రటరీ కా॥బి.వెంకటేశ్వరబాబు, ఒంగోలు రీజనల్ సెక్రటరీ కా॥వి.నరేంద్రకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ (లేడీస్) కా॥వి.వి.సుభాషిణమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ (ఎస్.సి/ఎస్.టి.) కా॥జి.దీవెన బాబు హాజరై మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

నర్సరావుపేట ఆర్.బి.ఒ లోకల్ సెక్రటరీ కా॥పి.ఎమ్.వి.రామకృష్ణ వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసింది.

## విరాళాలు

| పేరు | బ్రాంచి | విరాళం |
|---|---|---|
| డి.రమణి | పి.బి.బి. ఎమ్.వి.పి.కాలని | 11,111/- |
| పి.వి.శ్రీనివాసరావు | కాకినాడ ట్రెజరీ | 10,000/- |
| సయ్యద్ భాషా | అల్లిపురం | 5,116/- |
| కె.బ్రహ్మయ్య | వింజమూరు | 5,001/- |
| ఎమ్.వనిత | ఆర్.ఆర్.పేట, ఏలూరు | 3,000/- |
| ఎస్.సాంబశివరావు | తాడేపల్లి | 2,116/- |
| జి.శ్రీనివాసరావు | పేలేరు | 1,116/- |
| సయ్యద్ భాషా | అల్లిపురం | 1,116/- |
| ఎమ్.ఆర్.జె.జి.వేణుకుమార్ | నున్న | 1,116/- |
| ఎమ్.యాకోబ్ | ఇబ్రహీంపట్నం | 1,116/- |
| ఎమ్.శ్రీ గంగ | ఆర్.ఆర్.పేట, ఏలూరు | 1,116/- |
| కె.వెంకటమ్మ | మడకశిర | 1,116/- |
| కె.సూర్యనారాయణ | బాజి జంక్షన్,విశాఖపట్టణం | 1,116/- |

**యూనియన్‌పై అభిమానంతో విరాళాలనందించిన ఈ కామ్రేడ్లందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.**

**అనంతమైన దుఃఖాన్ని చిన్న నవ్వు చెరిపివేస్తుంది.**

## "సభ్యులకు అత్యవసర సమయాల్లో సొసైటీ అందించే సహాయం మరువలేనిది"
**- శ్రీ స్వామినాథన్, చీఫ్ జనరల్ మేనేజర్**



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో- ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, హైదరాబాద్ ఆఫీసు ప్రాంగణమును ఇటీవల ఆధునీకరించిన సందర్భముగా, ఆఫీసు ప్రారంభోత్సవము నవంబరు 5, 2018న మన హైదరాబాదు సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ స్వామినాథన్ గారి చేతుల మీదుగా ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి సర్కిల్ డిప్యూటీ జనరల్ మేనేజరు & సర్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ కె.వి.బంగారురాజుగారు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షులు కా॥ వి.వి.యస్.ఆర్.శర్మ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ అధ్యక్షులు కా॥యన్.రాధాక్రిష్ణన్ గౌరవ అతిథులుగా హాజరైనారు. సొసైటీ అధ్యక్షులు కా॥బి.ప్రకాష్, సొసైటీ కార్యదర్శి కా॥కె.పి.శ్రీనివాసరావు మరియు యూనియన్ సెంట్రల్ కమిటీ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భముగా చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ స్వామినాథన్‌గారు మాట్లాడుతూ "స్టాఫ్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ చూడడానికి చిన్న బ్రాంచిలా ఉండి మెంబర్లకు అనుకూలంగా కార్యకలాపాలు సాగిస్తూ నిబద్ధతతో పని చేస్తోంది. సభ్యులకు అత్యవసర సమయాల్లో సొసైటీ అందించే సహాయం మరువలేనిది. అత్యవసర సమయాల్లో సొసైటీలు చేసే ఈ సహాయం ఉద్యోగస్థులకు ఎంతో ఉపయోగకరం. బ్యాంకులో చేరిన తరువాత ఎటువంటి ష్యూరిటీ లేకుండా సొసైటీలలో తక్షణమే ఋణాన్ని పొందవచ్చు" అని సభ్యుల హర్షధ్వానాల మధ్య పేర్కొన్నారు. హైదరాబాద్ సొసైటీ కార్యాలయం ప్రారంభించడం తానెప్పటికీ మరిచిపోలేనని శ్రీ స్వామినాథన్ పేర్కొన్నారు.

ఈ సందర్భముగా మన ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.యస్.ఆర్.శర్మ మాట్లాడుతూ "మన విజ్ఞప్తిని మన్నించి మేనేజ్‌మెంట్ సొసైటీ కార్యాలయాన్ని ఆధునీకరించినందుకు ధన్యవాదములు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోని ఎంప్లాయీస్ సొసైటీలలో హైదరాబాద్ క్రెడిట్ సొసైటీ అత్యంత క్రమశిక్షణతో నడుస్తున్న సొసైటీ. ఈ సొసైటీ నూతన కార్యాలయంలో ఇంకా పురోభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కా॥ప్రకాష్, అధ్యక్షులు, హైదరాబాద్ క్రెడిట్ సొసైటీ వందన సమర్పణ చేస్తూ శ్రీ స్వామినాథన్‌గారికి, శ్రీ బంగారు రాజు గారికి మన నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియచేశారు.

## కేరళకు ఎస్.బి.ఐ స్టాఫ్ ఫెడరేషన్ రూ.40 లక్షల విరాళం



ఇటీవల భారీ వరదలతో అతలాకుతలమైన కేరళకు మన ఫెడరేషన్ ఆపన్న హస్తం అందించింది. కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.40 లక్షలు విరాళంగా ఇచ్చింది. 23 నవంబరు, 2018న మన ఫెడరేషన్ అధ్యక్షులు కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మ, జనరల్ సెక్రటరీ కా॥ ఎస్.కె.బంద్లిష్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు కా॥అజయ్ బదాని, కా॥సిద్ధార్థ్ ఖాన్, కేరళ సర్కిల్ యూనియన్ అధ్యక్షులు కా॥ ఫిలిప్ కోషి, జనరల్ సెక్రటరీ కా॥రాఘవన్ కేరళ ముఖ్యమంత్రి శ్రీ పినరయి విజయన్‌ను కలిసి విరాళం చెక్కును అందచేశారు.

**నాలుకను అదుపులో పెట్టుకోవడమే నిజమైన యోగసాధన.**

# ఘరానా ఎగవేతదారులకు ముందున్నది గడ్డుకాలమే

**బ్యాం**కులనుంచి భారీ మొత్తంలో అప్పు తీసుకుని దిగమింగి తిరిగి చెల్లించకుండా తిరుగుతున్న ఘరానా పెద్ద మనుషులు దేశం వదిలి పారిపోకుండా నిరోధించడానికి 'లుక్ అవుట్' సర్క్యులర్లు జారీ చేయవలసిందిగా హోం మినిస్ట్రీని కోరడానికి ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రధాన కార్యనిర్వహణాధికారులకు భారత ప్రభుత్వం అధికారం ఇవ్వడంతో ప్రపంచంలోని ఆరవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా పరిగణించబడుతున్న భారతదేశంలో బ్యాంక్ రుణాల ఎగవేతదారుల మీద యుద్ధం ప్రకటించినట్లయింది. 'లుక్ అవుట్' సర్క్యులర్ జారీ అయితే అంతర్జాతీయ విమానాశ్రయాల ఇమిగ్రేషన్ కౌంటర్ల దగ్గర నిఘాపెట్టి ఎగవేతదారులు దేశం వదిలి వెళ్లకుండా చర్యలు తీసుకుంటారు. 2016 మార్చి నుంచి ఇప్పటి దాకా నలుగురు అతిపెద్ద ఎగవేతదారులు దేశం వదిలి పారిపోవడంతో ప్రభుత్వం ఇకమీదట అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో జరిగిన అండర్ టేకింగ్ లెటర్ల కుంభకోణం నేపథ్యంలో ఎగవేతదారులు దేశం వదిలి పారిపోకుండా నిరోధించడానికి 50 కోట్ల రూ.లు. అంతకు మించి రుణాలు పొందిన వాళ్ల పాస్‌పోర్టు వివరాలన్నీ సేకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. తప్పించుకు తిరుగుతున్న ఆర్థిక నేరస్తుల ఆస్తులను స్వాధీనం చేసుకుని విక్రయించే అధికారాన్ని బ్యాంకులకు ప్రసాదించే ఆర్థిక నేరస్తుల బిల్లుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ. 10లక్షల కోట్లకు పైగా రుణ బకాయిలతో విలవిలలాడుతున్న దేశ బ్యాంకింగ్ వ్యవస్థను ప్రక్షాళన చేసి నూతన జవసత్వాలను అందించాలనీ, రుణగ్రహీతలు, బ్యాంకుల మధ్య సంబంధాల్లో మౌలిక మార్పు తీసుకు రావాలన్న సంకల్పం ఈ చర్యల ద్వారా వ్యక్తమౌతోందని భావించవచ్చు. నిందితుడు అరెస్టు నుంచి తప్పించుకొని తిరుగుతూ, నాన్ బెయిలబుల్ వారంట్ జారీ అయినప్పటికీ ట్రయల్ కోర్టుకు హాజరుకాకుండా దేశం వదిలి పారిపోయే అవకాశం ఉన్నట్లయితే అతనికి వ్యతిరేకంగా లుకవుట్ సర్క్యులర్ జారీ చేయవచ్చని ఢిల్లీ హైకోర్టు 2010లోనే స్పష్టం చేసింది. లుకవుట్ సర్క్యులర్ జారీ చేయబడిన వ్యక్తి భారత శిక్షా స్మృతి ప్రకారం "కాగ్నిజబుల్" నేరానికి పాల్పడి ఉండకపోతే అతడు దేశం వదిలిపోకుండా నిరోధించడానికి వీలులేదని కూడా ఢిల్లీ హైకోర్టు తెలిపింది. దీని ప్రకారం ఎగవేతదారులకు వ్యతిరేకంగా లుకవుట్ సర్క్యులర్ జారీ కావాలంటే బ్యాంక్ రుణాలను తిరిగి చెల్లించకపోవడం నేరపూరిత చర్యగా బ్యాంకులు నిరూపించవలసి ఉంటుంది.

ఎగవేతదారుల పేర్లను బహిరంగంగా ప్రకటించి వారి పేరు ప్రతిష్ఠలకు భంగం కలిగించడం ద్వారా రుణాలను తిరిగి చెల్లించేలా వారి మీద ఒత్తిడి తీసుకువచ్చే 'నేమ్ అండ్ షేమ్' విధానాన్ని చాలాకాలంగా వాణిజ్యబ్యాంకులు పాటిస్తూ వచ్చాయి.

1990ల్లోనే సిటీబ్యాంక్ హోమ్‌లోన్ ఎగవేతదార్ల ఇంటిమీదికి కొందరిని పంపి వారి ఇళ్ల దగ్గర పాటలు పాడించి, నృత్యాలు చేయించడం ద్వారా వారికి అవమానకర పరిస్థితులు కల్పించింది. ఎగవేతదారుల ఫోటోలతో పోస్టర్లు ముద్రించడం కూడా జరిగింది. ఎగవేతదారుల ఇంటికి సమీపంలోని బ్యాంకు శాఖల కార్యాలయాల్లో ఎగవేతదారుల ఫోటోలను పదిమందికీ కనిపించేలా అతికించడం కూడా కొన్ని బ్యాంకులు చేశాయి. దేశంలోనే అతిపెద్ద బ్యాంక్ భారతీయ స్టేట్ బ్యాంక్ కూడా 2013లో ఉద్దేశ్యపూర్వకంగా రుణాలు ఎగవేస్తున్న డిఫాల్టర్ల, వారి గ్యారంటార్ల పేర్లు, ఫోటోలను వార్తాపత్రికల్లో ప్రచురించింది. అయితే అలాంటి చర్యలన్నీ వ్యక్తులకు, చిన్న మధ్య తరహా సంస్థలకు ఇచ్చిన రుణాల విషయంలోనే కొంత మేర ఫలితాన్నిచ్చాయి. హైప్రొఫైల్ కార్పొరేట్ రుణగ్రహీతలు అలాంటి చర్యలకు ఏ మాత్రం చలించలేదు.

ఉద్దేశ్యపూర్వకంగా బ్యాంక్ రుణాలను కట్టకుండా మొండికేస్తున్న బడా ఎగవేతదార్ల జాబితాను బయటపెట్టాలన్న సుప్రీంకోర్టు తీర్పునూ, కేంద్ర సమాచార కమీషన్ ఉత్తర్వులనూ ఉల్లంఘించినందుకు ఇటీవల సమాచార కమీషన్ సాక్షాత్తు ఆర్.బి.ఐ. గవర్నర్‌కే షోకాజ్ నోటీసు జారీ చేసింది. బ్యాంకుల పారుబాకీల గురించి రిజర్వ్‌బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ రాసిన ఉత్తరాన్ని బయటపెట్టాలని కూడా సి.ఐ.సి.ప్రధానమంత్రి కార్యాలయాన్ని కోరింది. మార్చి 2016లో అతి పెద్ద రుణ ఎగవేతదారుల జాబితాను సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు సమర్పిస్తూ వాళ్లపేర్లను బహిరంగంగా ప్రకటిస్తే నిజంగానే ఇబ్బందుల్లో ఉన్న కంపెనీల ఆర్థిక పరిస్థితి మరింత క్షీణించి అవి తిరిగి కోలుకోలేనంతగా దెబ్బతినే ప్రమాదముందని ఆర్.బి.ఐ. తెలియజేసింది. 1990 ప్రాంతంలో భారతీయ బ్యాంకులకు ఇంకా సాంకేతికంగా ఆధునిక పద్ధతులు అందుబాటులో లేని కాలంలో ఎగవేతదారులు ఆ పరిస్థితిని ఆసరాగా తీసుకుని ఒక బ్యాంకు

నుంచి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించకుండా ఆ విషయాన్ని కప్పిపుచ్చి ఇతర బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయించుకునేవారు. ఆ రోజుల్లోనే రిజర్వ్‌బ్యాంక్ ప్రముఖ ఎగవేతదారుల జాబితాను ఒక ఫ్లాఫీ డిస్క్‌లో పొందుపరచి వివిధ బ్యాంకులకు సర్క్యులేట్ చేయడం ప్రారంభించింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థలో ఉన్న మొత్తం ఎగవేతదారుల వివరాలన్నీ ఇప్పుడు వివిధ క్రెడిట్ బ్యూరోల ద్వారా బ్యాంకులకు అందుబాటులోకి వచ్చాయి. ఒకసారి బ్యాంక్ రుణం తీర్చకపోతే ఇక కొత్తగా రుణాన్ని పొందడం ఇప్పుడు వీలుకాని పరిస్థితి ఏర్పడింది.

బ్యాంకులదగ్గర ఎగవేతదారుల వివరాలన్నీ అందుబాటులో ఉన్నప్పుడు వారికి కొత్తగా రుణాలు కూడా దొరకని పరిస్థితి ఉన్నప్పుడు ఇక ఆ వివరాలన్నీ ప్రజలకందరికీ ఎందుకు ప్రకటించాలి? దానివల్ల అదనంగా ఒనగూరే ప్రయోజనమేమిటి? అని కొన్నివర్గాల నుండి ప్రశ్నలు ఎదురవుతున్నాయి. భారతదేశ బ్యాంకింగ్‌రంగంలో సుమారు 70శాతం మార్కెట్ వాటా కల్గి ఉన్న ప్రభుత్వరంగ బ్యాంకులు పన్ను చెల్లింపుదారుల నిధులు సమకూరుతున్నందువల్లే నిలదొక్కుకోగలుగుతున్నాయి. అందుకే ప్రజలకు ఎగవేతదారుల గురించిన సమాచారం తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అయితే రుణాలు తీసుకున్న సంస్థల వివరాలు బహిరంగంగా ప్రకటించడం రుణదాత, గ్రహీతల మధ్య ఉన్న కాంట్రాక్ట్‌ను ఉల్లంఘించినట్లవుతుందని రిజర్వ్‌బ్యాంక్ తటపటాయిస్తోంది. దీనిగురించి బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ ఏమీ చెప్పకపోయినా రుణగ్రహీతల వివరాలు వెల్లడిచేయక పోవడం అన్న సంప్రదాయాన్ని ప్రపంచవ్యాప్తంగా బ్యాంకులన్నీ పాటిస్తూనే ఉన్నాయి.

అయితే బ్యాంక్ రుణాలను తీసుకుని ఉద్దేశ్యపూర్వకంగా బ్యాంకులకు ఎగనామం పెడతున్న 'విల్‌ఫుల్ డిఫాల్టర్ల' విషయంలో ఆ సాంప్రదాయాన్ని పాటించనవసరం లేదని నిపుణులు భావిస్తున్నారు. అయితే ఎవరు ఉద్దేశ్యపూర్వకంగా రుణాలు ఎగవేస్తున్నారు? ఎవరు నిజంగానే ఇబ్బందుల్లో ఉండి పరిస్థితి మెరుగుపడితే రుణాలు తిరిగి చెల్లించాలని ప్రయత్నిస్తున్నారు? అనే విషయాన్ని నిర్ధారించడానికి శాస్త్రీయమైన ఫోరెన్సిక్ ఆడిట్ జరపాలి. ఏది ఏమైనా 'విల్‌ఫుల్ డిఫాల్టర్ల' విషయంలో కఠినచర్యలు తీసుకోనక తప్పదన్న ఏకాభిప్రాయం అన్నివర్గాల్లో వ్యక్తమౌతోంది.

## 10 FOODS AND DRINKS TO HELP MANAGE BLOOD SUGAR

Delicious and surprising diabetes friendly food options are as close as your kitchen.

**HIGHLIGHTS**

- Including the right foods in your diet is key to blood sugar management
- Diabetics can consume some fruits
- Food with a low glycemic index are ideal for diabetics

If you have prediabetes or diabetes, the right diabetic meal plan is key to managing blood sugar levels. Sometimes, it can be tricky to choose the right foods and drinks as part of your diabetic. Here is a list which will make your choice easier

### 1. Beans (Of Any Kind!)

Whether they're lentils, kidney, pinto, black or garbanzo; beans have a low glycemic index, which means the carbohydrates are released gradually and hence they're less likely to cause aspike in the blood sugar levels. According to a recent study, eating a cup of beans daily for three months as part of a low-glycemic index diet lowered HbA1c levels by half a percentage point.

### 2. Apples

Many people think that there is no room fruits in a diabetic diet but this isn't true. One can consume fruits with a low or medium glycemic indexlike apples. Eating an apple a day also has other benefits – they are high in fiber, vitamin C and are fat-free too! Not to mention an easy portable snack option.

**Tip:** Toss an apple in your lunch bag or grab one between meals. Bake them and add cinnamon for a warm treat.

### 3. Ensure Diabetes Care

When you're having a hectic day it can be difficult to eat right. Ensure Diabetes Care can make things easier. Made by Abbott, it has carbohydrates that are slowly digested and absorbed to help minimize blood sugar spikes. With fewer than 230 calories per serve it's a smart and portion controlled choice.

**Tip:** Carry a serve of Ensure Diabetes Care powder in your shaker (to be consumed with water) so you always have a healthy snack on hand – no matter how busy your day is.

**4. Almonds**

These crunchy nuts are rich in magnesium, a mineral that may help your body2 use its own insulin more effectively. Try including about one ounce (about 23 whole nuts) almonds in our diet which supplies nearly 20 percent3 of your daily dose of this blood sugar-balancing mineral. Plus, nuts like almonds are high in monounsaturated fatty acids, protein, and fiber, which makes them a great snack for diabetics.

**Tip:** For healthy snacking on-the-go, pack 30g almonds into single-serve containers.

**5. Spinach**

This leafy green has 21 calories per cooked cup and is filled with blood sugar-friendly magnesium and fiber4. You can also enjoy spinach raw, sautéed with olive oil, cooked or blended making it a versatile choice!

**Tip:** Toss a and ful of baby spinach into your smoothie or use it in place of lettuce in salads.

**6. Chia Seeds**

You might have heard that losing or managing weight is one of the best things you can do to improve your blood sugar levels. Chia seeds will help you do exactly that. In a recent study5, it was found that people with diabetes who added about an ounce of chia seeds to a calorie controlled diet for six months shed four pounds and trimmed an inchand-a-half from their waistlines. Besides being packed with fiber, these gems also contain protein and provide 18 percent of your recommended daily intake of calcium.

**Tip:** Combine a quarter-cup of chia seeds with one cup of 1 percent or non-fat milk and one-half cup of diced fruit. Refrigerate overnight and enjoy for breakfast the next morning.

**7. Blueberries**

Blueberries contain compounds that have been shown to help reduce the risk of heart disease and help improve how your body uses insulin. As per a recent study, eating the equivalent of about 2 cups of blueberries daily improved insulin sensitivity in overweight people with insulin resistance. They're also a great source of fiber and other nutrients such as vitamin C and antioxidants.

**Tip:** Take half a cup of fresh blueberries (or defrosted, frozen blueberries) and spoon over plain, unsweetened yogurt. You can also add a cup of blueberries to your smoothie.

**8. Oatmeal**

Oatmeal isn't just good for your heart, it can also help control blood sugars. Just like apples, steel cut and rolled oats have a low glycemic index7. Just keep in mind that while steel cut and rolled oats are great picks whereas highly processed, instant and quick oats tend to be higher on the glycemic index so they're not as blood sugar-friendly.

**Tip:** Opt for steel or rolled oats cooked oatmeal with masala as a savoury option and with blueberries for a sweet option and enjoy a hearty, hot breakfast.

**9. Turmeric**

This golden spice contains curcumin, a substance that can keep your pancreas healthy and prevent prediabetes from turning into Type 2 diabetes. Researchers, while conducting a study, gave participants who had prediabetes 1500 mg of a curcumin supplement daily or a placebo for nine months. It was found that 16 percent of people in the placebo group went on to become diabetic, while the entire curcumin group remained diabetes free. This study8 provides some insight into how an ancient spice like turmeric can help improve how the body can improve its sensitivity to insulin.

**Tip:** Curry powder is filled with turmeric, soload up on your favourite food and be sure not to miss your daily dose of turmeric.

**10. Chamomile Tea**

Chamomile tea has long been used for a variety of ailments. Existing research shows that it has antioxidant and anticancer properties, and a recent study found that it may help manage blood sugar levels as well. When participants in the study9 drank one cup of chamomile tea after meals three times per day for six weeks, they showed a reduction in blood sugar levels, insulin, and insulin resistance.

**Tip:** Replace an after-dinner cocktail with a freshly brewed cup of chamomile tea. Try adding a slice of lemon for flavor and an extra dose of vitamin C. With these tasty foods and drinks optimal blood sugar management is in your hands!

# 70 ఏళ్ల క్రితం అక్టోబర్ 1947

*Continuation from last month ...*

Just after the Industrial Revolution, the economic initiative within countries which developed on capitalist lines was polycentric. Its sources were many and it depended on private individuals but under the pressure of competition and due to the inherent urge for rationalisation, the economic structure of capitalist countries has undergone changes in the continuous lookout for higher efficiency. It was in this period that economic life of advanced capitalist countries assumed gigantic proportions in many directions and brought in its train equally large financial institutions to help the industrial Leviathans finally to fuse with them.

In the course of time, these financial institutions or Banks have come to control the industrial Leviathans through the accumulation of essential economic energy and become the nerve centre of the entire economic life. The individual industrial capitalists had gradually come to be totally-subjugated to the advanced elements of their class, namely the plutocrats men who are at the helm of affairs of gigantic financial institutions. Now we are the men who are the drawers of water and hewers of wood in these institutions. It is we who keep the Banks, nay capitalism itself, going and are in reality so many living cells which constitute the economic nerve centre in any modern society. Any action on our part is bound to give rise to waves of repercussions which the capitalists operating on the industrial border of the economic life will surely feel. That shows the vital position the Bank workers have in the economic system.

But, Comrades, our strategic position has also increased the burden of our responsibility of forging out the progressive leadership of the Trade Union movement among the pen workers. It has also imposed upon us the task of co-ordination and has clearly pointed out who are to be linked up and with whom we have to fall in line.

We have our comrades in innumerable firms operating the commercial machinery of the capitalists and suffering from the lot that the employers have determined for them. We have our comrades in factories, mills and workshops who are being literally ground down under the crushing weight of poverty. In the most critical hour of struggle, they are the friends to whom alone we can look for sympathy, help and support. They are our real friends - class friends -- friends in adversity and prosperity. In our own interest and in the broader interest of social advancement, we must line up with our comrades in factories and mercantile offices. The more the economic crisis of the country will deepen the more clearly the necessity of the united front of the toilers and the exploited will be revealed.

Apart from the general importance, the employees of the Imperial Bank have automatically come to occupy a particularly vital position in the financial structure of India. We had been for a long time the unconscious tools in the hands of the foreign exploiters of our mother country. The Imperial Bank of India had invaluable contribution towards the imperialistic domination and exploitation of India. The history of the Imperial Bank is practically the financial story of the British rule over India. In that nefarious business of imperialism, we have been exploited and utilised by their financial agents.

But our further utilisation in the perpetuation of the imperialists financial stranglehold over India is no longer possible. Those helpless days are gone. Politically the situation has changed. Imperialism has been forced to quit. Today every worker, every peasant and every employee knows that he neither suffers alone nor he has to fight single handed.

In spite of the advance, imperialism however still continues to dominate us economically. In its persistent efforts to maintain economic status quo in India even after its political death, British imperialism has still now a very effective and powerful weapon in the Imperial Bank. It is our first duty to see that a deadly weapon of British controlled finance is no longer used against the interest of the Indian people.

I shall presently place before you some data which will tell us how firmly the Imperial Bank had in the past held the economic life of this poor country in its grip and still continues to maintain its clutch over us. As late as 1934 the Imperial Bank alone commanded 33.67% of the total bank deposits in India. Together with the foreign Exchange Banks Imperial Bank had complete control over the Indian money market and through it of the Indian economy having at their joint disposal more than 65% of the total organised bank capital in India. It is only in 1943 that all the other Indian Joint Stock Banks, scheduled and non-scheduled, together could catch the total deposit figure of the Imperial Bank and the Foreign Exchange Banks. There also, we should not over-look the contribution of the inflation in India to the growth of native banking in war years. But even then, the Imperial Bank of India is still the largest single banking unit of the country. How this supreme position of imperialism's financial machinery was maintained and is now being maintained need not be explained in detail. We all know that sheer discrimination against Indian interests was the only method in use. This hostile attitude of the big bosses of the Imperial Bank acquired such a notoriety that complaints against it were made before the Central Banking Enquiry committee.

***Contd. ..... next month***

## e-CIRCULARS ISSUED DURING OCTOBER - 2018

STREAMLINING THE PROCESS OF PUBLIC ISSUE UNDER THE SEBI GUIDLINES
NBG/PBU/LIMA-ASBA/15/2018 - 19 DATED 01/10/18

REPORTING OF FRAUDS: CLARIFICATION ON SINGLE / COMMON REPORTING
RISK/FMD-FRAUD/6/2018 - 19 DATED 01/10/18

WAIVER OF (I) CASH HANDLING CHARGES (II) CASH PICK UP CHARGES ( EXCLUDING AGENCY CHARGES)
NBG/TBU-LTP/18/2018 - 19 DATED 01/10/18

RBI DIRECTIVES ON IMPLEMENTATION OF CHEQUE TRUNCATION SYSTEM (CTS) FOR CENTRAL GOVERNMENT CHEQUES AND DISPENSATION OF P2F W.E.F.01.02.2016
NBG/GAD-CTS/19/2018 - 19 DATED 01/10/18

MASTER CIRCULAR ON BANKING FACILITIES TO VISUALLY CHALLENGED REVIEW / UPDATION AS ON 01.10.2018
NBG/S&P-MISC/4/2018 - 19 DATED 01/10/18

MASTER CIRCULAR ON DROP BOX FACILITY
NBG/S&P-DROPBOX/5/2018 - 19 DATED 01/10/18

CLARIFICATION ON FOREIGN EXCHANGE RELATED SERVICE CHARGES
CCO/CPPD-ADV/86/2018 - 19 DATED 03/10/18

RUPEE PREPAID CARDS SOP FOR PASSING EXCEPTION ENTRIES & DISPOSAL OF DEBIT ENTRIES IN ON-US ATM AND LATE SETTLEMENT OF POS TRANSACTIONS
R&DB/CS&NB-PREPAID CA/26/2018 - 19 DATED 03/10/18

IDENTIFICATION OF WILFUL DEFAULT CBS MENU NAVIGATION
CCO/CPPD-ADV/87/2018 - 19 DATED 03/10/18

EXTERNAL COMMERCIAL BORROWINGS (ECB) POLICY – LIBERALISATION
IBG/IBG- Domestic(IBD)/31/2018 - 19 DATED 05/10/18

HEDGING OF EXTERNAL COMMERCIAL BORROWING
IBG/IBG- Domestic(IBD)/30/2018 - 19 DATED 05/10/18

AGRI BUSINESS- AGRI GOLD LOANS:FRAUD RISK MANAGEMENT - PREVENTION OF FRAUDS
NBG-AB-IC&GL/ABU-ICGL-GOLDLOAN/8/2018 - 19 DATED 06/10/18

PERSONAL AND EDUCATION LOANS : REVISION IN RATE OF INTEREST W.E.F. 01.10.2018
NBG/PBU/PL-MCLR/38/2018 - 19 DATED 08/10/18

UPDATION OF EMAIL ID IN ACCOUNT
R&DB/OPS-KYC/KYC/8/2018 - 19 DATED 08/10/18

STAFF:: MISCELLANEOUS VACATION POLICY
CDO/P&HRD-PM/42/2018 - 19 DATED 09/10/18

PERSONAL BANKING: CAR LOANS VERIFICATION OF DOCUMENTS TO PREVENT FRAUDS
NBG/PBU/AL-AUTOLOAN/29/2018 - 19 DATED 09/10/18

PBBU: AUTO LOAN NEW BGL ACCOUNT FOR PAYMENT OF INCENTIVES
NBG/PBU/AL-AUTOLOAN/30/2018 - 19 DATED 09/10/18

CRA VALIDATION PROCESS FLOW
CCO/CPPD-ADV/92/2018 - 19 DATED 10/10/18

KNOW YOUR CUSTOMER (KYC) NORMS E-KYC FUNCTIONALITY FOR CREATION OF CUSTOMER INFORMATION FILES (CIFS)/ OPENING OF ACCOUNTS
R&DB/OPS-KYC/KYC/9/2018 - 19 DATED 10/10/18

INDIVIDUAL HOUSING LOAN SCHEME (IHLS) GROUP LIFE INSURANCE POLICY
CDO/P&HRD-IR/43/2018 - 19 DATED 11/10/18

RELATIONSHIP MANAGEMENT APPLICATION ACTIVE ENTITIES
GMUK/GMU/SP-MISC/46/2018 - 19 DATED 11/10/18

PROJECT - HRMS: ROLL OUT OF NEW SERVICE: SUBMISSION OF STATEMENT OF ASSETS AND LIABILITIES ONLINE SCRUTINY AND MIS REPORT
CDO/P&HRD-PM/44/2018 - 19 DATED 15/10/18

STANDING OPERATING PROCEDURE PRELIMINARY SCRUTINY OF CHEQUES
R&DB/BOD-GB/79/2018 - 19 DATED 17/10/18

PENSION DISBURSEMENT SUBMISION OF LIFE CERTIFICATE / DIGITAL LIFE CERTIFICATE
NBG/GAD-PENSION/21/2018 - 19 DATED 19/10/18

SBI RETIRED EMPLOYEES' MEDICAL BENEFIT SCHEME (REMBS) RE-INTRODUCTION OF THE SCHEME
CDO/P&HRD-PPFG/45/2018 - 19 DATED 20/10/18

STAFF: AWARD POST-MERGER PAYMENT OF SALARY & ALLOWANCE TO E-ABS EMPLOYEES
CDO/P&HRD-PM/48/2018 - 19 DATED 20/10/18

EXTERNAL CERTIFICATION COURSES - WITHDRAWAL OF HONORARIUM PAYMENT
CDO/STU-COURSES/8/2018 - 19 DATED 20/10/18

MOBILE WALLET: SUNSETTING OF SBI BUDDY
R&DB/CS^NB-SBB-MW/32/2018 - 19 DATED 25/10/18

SBI REALTY LOAN SCHEME-CLARIFICATION
NBG/RE,H&HD-HL/34/2018 - 19 DATED 26/10/18

STAFF: AWARD TREATMENT AT PLACES OTHER THAN THE HEADQUARTERS DEPENDENT FAMILY MEMBERS
CDO/P&HRD-PM/49/2018 - 19 DATED 26/10/18

STAFF IHLS: SOP FOR NPA AND TERM EXPIRED ACCOUNTS
NBG/RE,H&HD-HL/35/2018 - 19 DATED 30/10/18

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.